www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సోమవారం 03, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 166 | పేజీలు: 08 | వెల: 5/



## రాజధానిలో దంచి కొట్టిన వాన

**జలమయమైన రోడ్లు.. పలు చోట్ల ట్రాఫిక్ జామ్**

**మరో రెండు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు**

హైదరాబాద్, నవంబరు 2 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను మరోసారి భారీ వర్షం ఇబ్బందుల పాల్జేసింది. ఆదివారం సాయంత్రం సుమారు మిగతా 2లో..

అద్భుతం..అమోఘం..అపూర్వం..అనన్య సామాన్యం..వన్డే ప్రపంచ కప్ నాకౌట్ నుంచి భారత జట్టు కనబరచిన ప్రదర్శనకు ఈ ఉపమానాలన్నీ సరిపోవేమో! ఆతిథ్య జట్టే అయినా మెగా టోర్నమెంట్ ప్రారంభంలో హర్మన్ సేనపై పెద్దగా అంచనాల్లేవు. పైగా ప్రపంచ కప్‌కు ముందు స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌నూ టీమిండియా కోల్పోయింది. దాంతో సొంతగడ్డపై జరుగుతున్నా..వరల్డ్ కప్‌లో మన అమ్మాయిలను టైటిల్ ఫేవరెట్లలో ఒకరిగా క్రికెట్ పండితులు అంచనా వేయలేదు. అంతేకాదు మెగా టోర్నమెంట్‌లో భారత్ ప్రస్థానమూ సాఫీగా సాగలేదు. శ్రీలంక, పాకిస్థాన్‌లాంటి జట్లపై గెలుపొందినా..బలమైన టీమ్‌లకు ఎదురొడ్డలేకపోయింది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లపై పరాజయాలు చవిచూసింది. ఈనేపథ్యంలో అసలు సెమీఫైనల్‌కు చేరగలమా అనే అనుమానాలు ఉదయించాయి. కానీ తరువాతి మ్యాచ్‌ల్లో పుంజుకుని సెమీసఫైనల్లోకి అడుగుపెట్టి.. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో అమీతుమీకి సిద్ధమైంది. టోర్నమెంట్‌లో సెమీస్ ముందుకు వరకు టీమిండియా ఆట ఒక ఎత్తయితే నాకౌట్ నుంచి సాగిన భారత ఆట నిస్సందేహంగా మరో ఎత్తు ! కప్పు కల నెరవేరేందుకు కేవలం రెండడుగుల దూరంలో నిలిచిన మనోళ్లు ఆస్ట్రేలియాపై ఆకాశమే హద్దుగా విజృంభించారు. మహిళల క్రికెట్ చరిత్రలో నభూతో..అనే మ్యాచ్‌ను ఆవిష్కరించారు. ఆల్‌రౌండ్ షోతో ఏడుసార్లు చాంపియన్ ఆస్ట్రేలియాను పడగొట్టిన ఉత్సాహంతో ఫైనల్లోనూ ఉమెన్ ఇన్ బ్లూ అదరగొట్టారు. దక్షిణాఫ్రికా ఎదుట దాదాపు 300 పరుగుల లక్ష్యాన్ని ఉంచి మానసికంగా దెబ్బ కొట్టారు. కీలక బ్యాటర్లను త్వరగా పెవిలియన్ చేర్చి బౌలర్లు తమ కర్తవ్యాన్ని విజయవంతంగా నిర్వర్తించారు. అయితే కెప్టెన్ వోల్వార్ట్ సెంచరీ ఇన్నింగ్స్‌తో గుబులు రేపినా అమన్‌జోత్ సూపర్ క్యాచ్‌తో ఆమె అవుట్ కావడంతో భారత్ విజయం ఖాయమైంది. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలలో తిరుగులేని ప్రదర్శన కనబరచి విశ్వ విజేతలుగా నిలిచిన మన అమ్మాయిలకు హాట్సాఫ్..




- ఫైనల్లో దక్షిణాఫ్రికా చిత్తు
- డబ్బే డబ్బు..
- భారత్‌కు - రూ. 39.50 కోట్లు
- దక్షిణాఫ్రికాకు - రూ. 19.78 కోట్లు
- మహిళల వన్డే వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఎక్కువ పరుగులు (4 ఇన్నింగ్స్‌లో 331) చేసిన బ్యాటర్‌గా హర్మన్‌ప్రీత్. బెలిండా క్లార్క్ (6 ఇన్నింగ్స్‌లో 330)ను అధిగమించింది.
- పురుషుల, మహిళల క్రికెటర్లలో వరల్డ్ కప్ ఫైనల్లో ఫిఫ్టీ సాధించిన యంగెస్ట్ ప్లేయర్ (21 ఏళ్లు) గా షఫాలీ వర్మ.
- మహిళల వరల్డ్‌కప్ ఎడిషన్‌లో భారత్ తరఫున ఎక్కువ పరుగులు (434) సాధించిన బ్యాటర్‌గా స్మృతి మంధాన. 2017 వరల్డ్‌కప్‌లో మిథాలీ 409 పరుగులు సాధించింది. అలాగే ఒకే ఎడిషన్‌లో 200o రన్స్, 20o వికెట్లు తీసిన ఏకైక ప్లేయర్‌గా దీప్తి శర్మ నిలిచింది. మహిళల వరల్డ్‌కప్ ఫైనల్లో 50o రన్స్, 5 వికెట్లు తీసిన ప్లేయర్‌గా దీప్తి.

# భారత్‌దే వన్డే ప్రపంచ కప్

**దీప్తి, షఫాలీ ఆల్‌రౌండ్ షో**

**కెప్టెన్ వోల్వార్ట్ సెంచరీ వృథా**

ఆహా.. ఎంత మధురమో కదా ఈ విజయం. దాదాపు ఐదు దశాబ్దాల కల నెరవేరిన వేళ.. భారతావని యావత్తూ పులకరించిపోతోంది. గతంలో రెండు పర్యాయాలు ఫైనల్‌కు వచ్చి ఉసూరుమనిపించినా.. ఈసారి వన్డే విశ్వకప్‌లో ఆఖరి పంచ్ మనమ్మాయిలదే! టోర్నీ నాకౌట్ ముందు వరకు పెద్దగా ఆకట్టుకోలేక పోయిన మనమ్మాయిలు అసలు సిసలైన మ్యాచ్‌ల్లో మాత్రం సివంగుల్లా విజృంభించారు. సెమీస్‌లో ప్రపంచ రికార్డు ఛేదనను తిరగరాసి సమరోత్సాహంతో ఫైనల్లోకి అడుగుపెట్టగా.. టైటిల్ ఫైట్‌లోనూ పట్టు చేజారనీయలేదు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ బ్యాట్‌తో.. బంతితో సఫారీలపై పిడుగల్లే పడింది. ఇక అనూహ్య రీతిలో జట్టులోకి వచ్చిన యువ సంచలనం షఫాలీ వర్మ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లోనూ అదరగొట్టింది. ఫలితంగా భారత మహిళల క్రికెట్ చరిత్రలోనే చిరస్మరణీయ ఘట్టం ఆవిష్కృతమైంది. మన మహిళల క్రికెట్‌లో ఎవ్వరికీ సాధ్యం కాని రీతిలో వన్డే విశ్వకప్‌ను హర్మన్ బృందం సగర్వంగా ముద్దాడి.. కోట్లాది అభిమా నులను మంత్రముగ్ధులను చేసింది. ఎన్నో అవమా నాలను తట్టుకుంటూ భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన పురోగతికి నిదర్శనం ఈ అద్భుతం.ఇక అమ్మాయిలూ.. ఈ విజయస్ఫూర్తితో ఆకాశమే హద్దుగా దూసుకువెళ్లండి.. విజయోస్తు. మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమే

- పెయిడ్ సర్వేలతో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు.. వాటిని తిప్పికొట్టండి
- కాంగ్రెస్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి వివరించండి
- 'జూబ్లీహిల్స్' గెలుపు ప్రభుత్వానికి, మంత్రులకూ కీలకమే
- మీ సొంత ఎన్నికలా తీసుకుని పనిచేయండి.. పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిపెట్టండి
- ఎవరి పనితీరు ఎలా ఉందన్నది అధిష్ఠానం చూస్తోంది.. మంత్రులతో సీఎం
- వంద ఓట్లకొక బూత్ స్థాయి ఏజెంట్‌ను పెట్టాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- ప్రచార సమన్వయం కోసం కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు



హైదరాబాద్, నవంబరు 2 (వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమేనని, అయినా సరే ఏమాత్రం అలసత్వం చూపవద్దని మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు, పెయిడ్ సర్వేలను ప్రజల్లోకి తీసుకెళు తోందని, వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని దిశానిర్దేశం చేశారు. వాస్తవాలను ప్రజలకు వివరిం చాలని.. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరు దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ ఎన్నిక ప్రభుత్వానికి, మంత్రులకు కూడా కీలకమేనని స్పష్టం చేశారు. అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని మిగతా 2లో..



## హైడ్రా అరాచకాలకు పాల్పడుతోంది..

- పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపి కూల్చేస్తోంది
- మంత్రులు పొంగులేటి, వివేక్ ఇళ్లు చెరువుల్లోనే ఉన్నాయి
- రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లూ బఫర్ జోన్‌లోనే..
- కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా?: కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 2 (వార్త వేదిక సూర్య): మూసీ ప్రక్షాళన, హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కారు అరాచకానికి పాల్పడుతోందని, ఎంతో మంది గూడు కోల్పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేసే బాధ్యత తనదని, 500 రోజులు ఆగితే కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. హైడ్రా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 'పెద్దోళ్లకు ఓ న్యాయం.. పేదలకు ఒక న్యాయం' పేరిట ఆదివారం తెలంగాణ భవన్‌లో ఎగ్జిబిషన్ నిర్వహించారు. మిగతా 2లో..

## సన్నబియ్యం పథకాన్ని రద్దు చేసే దమ్ముందా?

- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్..
- కాంగ్రెసకు ఓటేయకపోతే బెదిరిస్తారా? అని ఆగ్రహం



హైదరాబాద్, నవంబరు 2 (వార్త వేదిక సూర్య): దమ్ముంటే సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. కాంగ్రెసకు ఓటు వేయకపోతే సన్న బియ్యం ఇవ్వడం మానేస్తామంటూ సీఎం హోదాలో రేవంత్ బెదిరింపులకు దిగడం ఎంత వరకు సబబు? అని మండిపడ్డారు. ఈ బెదిరింపులు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓడిపోతామనే నిరాశతోనా? లేదంటే ఇది మిగతా 2లో..

## నేటి నుంచి హెలికాప్టర్ సర్వే

- ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పునరుద్ధరణ కోసం నిర్వహణ
- స్వయంగా పర్యవేక్షించనున్న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్
- నేడు మన్నెవారిపల్లికి రేవంత్



హైదరాబాద్, నవంబరు 2 (వార్త వేదిక సూర్య): శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్-ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల పునరుద్ధరణలో భాగంగా సోమవారం హెలికాప్టర్‌తో 'మాగ్నెటిక్ జియోఫి జికల్ సర్వే'ను ప్రారంభించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం నాగర్‌కర్నూలు జిల్లా మన్నేవారిపల్లి చేరుకుని సర్వేను పర్యవేక్షిం చనున్నారు. సర్వే జరిపే హెలికాప్టర్‌కు సమాంతరంగా మరో హెలికాప్టర్‌లో సీఎం, మంత్రి ప్రయాణిస్తూ పరిశీలిస్తారు. నేషనల్ జియోఫిజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) మిగతా 2లో..



## ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

- వేధింపులపై గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆందోళన
- షాద్‌నగర్‌లో ఆరు గంటల పాటు ధర్నా
- ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్
- పోలీసులు, విద్యార్థినుల మధ్య తోపులాట

షాద్‌నగర్/షాద్‌నగర్ రూరల్, నవంబరు 2 (వార్త వేదిక సూర్య): నిత్యం తమను వేధిస్తున్న ప్రిన్సిపాల్ శైలజను సస్పెండ్ చేయాలంటూ నాగర్‌కర్నూల్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు కదం తొక్కారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రధాన కూడలిలో 400 మందికి పైగా విద్యార్థినులు సుమారు 6 గంటల పాటు ధర్నా చేశారు. కలెక్టర్ వచ్చి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడామని, ప్రిన్సిపాల్‌పై మిగతా 2లో..

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా

మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.

పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని షాద్‌నగర్ సీఐ విజయకుమార్ తెలిపినా వినలేదు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థినుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఓ విద్యార్థిని సొమ్మసిల్లి పడిపోయింది. చివరికి పోలీసులు విద్యార్థినులను ఒప్పించి పోలీస్ స్టేషన్‌కు తరలించి.. స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ జోనల్ అధికారి నిర్మల కళాశాలకు వచ్చి విచారణ చేపట్టారు. ప్రిన్సిపాల్ వేధింపుల గురించి విద్యార్థినులు ఏకరువు పెట్టారు. గుడ్‌మార్నింగ్ చెప్పలేదని ఇంటర్నల్ పరీక్షలకు రానివ్వలేదన్నారు. ప్రిన్సిపాల్‌ను కూడా విచారించి సర్కారుకు నివేదిక అందజేస్తామని, వారంలో చర్యలు తీసుకుంటామని నిర్మల చెప్పారు.

### విద్యార్థుల నుంచే ఫీజుల వసూలు

నాగర్‌కర్నూల్‌కు చెందిన సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాలను షాద్‌నగర్ శివారులోని ఖాళీగా ఉన్న నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్‌గా శైలజ పనిచేస్తున్నారు. ఆమె సూర్యాపేట గురుకుల డిగ్రీ కళాశాలలో పనిచేస్తుండగా పలు అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఈ కళాశాలకు బదిలీ చేశారు. ఆమె ఇక్కడా విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విద్యార్థినులు ఆరోపించారు. తమ పరీక్ష ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తున్నా ఫీజు చెల్లించాలంటూ 490 మంది విద్యార్థినుల నుంచి రూ.2,300 చొప్పున వసూలు చే శారని తెలిపారు. విద్యార్థినుల కార్పస్‌ఫండ్ కోసం ప్రతి నెలా రూ.50 వేలు జమ చేస్తుంటే ఆ డబ్బులను తమకు ఇవ్వడం లేదన్నారు. ఎవరైనా ఫైనలియర్ విద్యార్థిని వివాహం చేసుకుంటే ఆమె తల్లిదండ్రులు ఎంత కట్నం ఇస్తున్నారో.. అందులో సగం ఎంతైతే అంత తనకివ్వాలని వేధిస్తున్నారని తెలిపారు. కళాశాలకు 20 కేజీల మటన్ సరఫరా అవుతుంటే.. అందులో సగం ప్రిన్సిపాల్ నొక్కేస్తున్నారని చెప్పారు. ప్రిన్సిపాల్ శైలజకు ఇతర అధ్యాపకులు కూడా అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. కాగా, విద్యార్థినుల ధర్నాతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సుమారు 4 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

# రాజధానిలో దంచి కొట్టిన వాన

(మొదటి పేజీ తరువాయి)

20 నిమిషాల పాటు ఆగకుండా దంచికొట్టింది. ఉదయం నుంచి పొడి వాతావరణం ఉన్నప్పటికీ.. సాయంత్రం భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాను ప్రభావంతో గత నెల 28న రాత్రి నుంచి 29వ తేదీ రాత్రి వరకు తెరిపిలేకుండా భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో మరోసారి భారీ వర్షం అవస్థలు సృష్టించింది. ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్, పంజాగుట్ట, చిక్కడపల్లి, సికింద్రాబాద్, బేగంపేట్, మియాపూర్, లింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లపై వరద ప్రవహించడంతోపాటు గుంతల్లో నీరు నిలిచిపోయింది. మాసబ్‌ట్యాంక్ బంజారాహిల్స్ మార్గంలో, జూబ్లీహిల్స్ నుంచి మాదాపూర్, హైటెక్‌సిటీ రోడ్డులో, మెహిదీపట్నం–అమీర్‌పేట్, ఉప్పల్–నాగోల్ మార్గాల్లో, మియాపూర్‌లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కేవలం ఇరవై నిమిషాల పాటు కురిసిన వర్షానికే అమీర్‌పేట్, బేగంపేట్, సికింద్రాబాద్‌లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. నగరంలో మరో రెండు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# సన్నబియ్యం పథకాన్ని రద్దు చేసే దమ్ముందా?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ మార్కు రాజకీయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నిధులతో ఏమైనా బియ్యం ఇస్తున్నారా? అని నిలదీశారు. సన్నబియ్యం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని, కిలోకు రూ.42 చొప్పున కేంద్రం చెల్లిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ.15మాత్రమే ఇస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమస్యలను, ప్రజల ఇబ్బందులను పరిష్కరించగల ఏకైక పార్టీ బీజేపీయేనని, ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్లతో, యూసుఫగూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో ఉదయపు నడకకు వచ్చి న ప్రజలతో కిషన్ రెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హద్దులు దాటి మితిమీరి వ్యవహరిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బంజారాహిల్స్‌లో పెద్దమ్మ గుడికి స్థలం ఇవ్వడానికి ముందుకు రాని రాష్ట్ర ప్రభుత్వం.. ఖబరస్థాన్ కోసం మాత్రం ఎకరాల కొద్దీ భూములను ధారాదత్తం చేసిందని ఆయన ఆరోపించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమే

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని, మంచి మెజారిటీతో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి ఒక్కో డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున బాధ్యతలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో మంత్రులతో విందు సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కూడా ఇందులో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ప్రచారం, ఇతర కార్యక్రమాలపై సీఎం సమీక్ష జరిపారు. ఆయా డివిజన్లలో ఇన్‌చార్జి మంత్రుల పనితీరు బాగానే ఉందని, పార్టీ విజయం కూడా సునాయాసమేనని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఉప ఎన్నిక ప్రభుత్వానికి చాలా కీలకమని, మంత్రులంతా సొంత ఎన్నికలా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఎవరి పనితీరు ఎలా ఉందన్నది అధిష్ఠానం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని చెప్పారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని, పెయిడ్ సర్వేలను వినియోగించుకుంటోందని రేవంత్ పేర్కొన్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకుని తప్పుడు సమాచారాన్ని జనంలోకి తీసుకెళుతోందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ చేస్తున్న ఆ తప్పుడు ప్రచారాలను, తప్పుడు సర్వేలను మంత్రులు బలంగా తిప్పి కొట్టాలని సూచించారు. పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని.. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక బూత్ స్థాయి ఏజెంట్‌ను పెట్టి, పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఇక ఈ ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని మంత్రులకు మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ సూచించారు. ఇక కొత్తమంత్రి అజారుద్దీన్‌కు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డికి మంత్రులు అభినందనలు తెలిపారు.

### ప్రచారంపై సమన్వయ కమిటీ ఏర్పాటు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారాన్ని సమన్వయం చేసుకునేందుకు కో–ఆర్డినేషన్ కమిటీని నియమించారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి చైర్మన్‌గా, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కో–చైర్మన్‌గా, మరో 14 మంది సభ్యులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

# నేటి నుంచి హెలికాప్టర్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సర్వే హెలికాప్టర్ దాదాపు 200 కి.మీ. మేర ప్రయాణిస్తూ సొరంగం తవ్వాల్సిన ప్రాంతంలో భూగర్భంలో 800–1000 మీటర్ల లోతు వరకు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో జల్లెడ పడుతుంది. గత ఫిబ్రవరిలో సొరంగం కుప్పకూలిన ఘటనలో కార్మికులు మృత్యువాత పడడంతో పాటు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) ముక్కలు చెక్క లైంది. దీంతో నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు అత్యంత సురక్షిత పద్ధతిలో సొరంగం తవ్వకాలను పునరుద్ధరించడానికి ఈ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టులో భాగంగా రెండు సొరంగాల్లో రెండోదాని తవ్వకాలు పూర్తయ్యాయి. ఒకటో సొరంగాన్ని మొత్తం 43.93 కి.మీ. తవ్వాల్సి ఉండగా.. ఇన్‌లెట్ వైపు నుంచి 13.94 కి.మీ., అవుట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. తవ్వకం ఇప్పటికే పూర్తయింది. మధ్యలో 9.8 కి.మీ. తవ్వాల్సి ఉంది.





### సర్వే ఇలా చేస్తారు..

24 మీటర్ల వ్యాసం కలిగిన ట్రాన్స్‌మిటర్ లూప్‌ను హెలికాప్టర్‌కు వేలాడదీస్తారు. హెలికాప్టర్ సొరంగం తవ్వాల్సిన ప్రాంతంపై ఎగురుతుండగా ట్రాన్స్‌మిటర్ లూప్ ద్వారా సర్వే చేస్తారు. అది విద్యుదయస్కాంత తరంగాలను పంపిస్తుంది. అవి భూగర్భంలోని పొరలకు తాకి తిరిగొస్తాయి. వాటిని రిసీవర్ ద్వారా గ్రహించి.. వాటి ఆధారంగా భూగర్భంలో ఎలాంటి నిర్మాణం ఉందో అంచనా వేస్తారు. 800–1,000 మీటర్ల లోతుల్లో ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయా? నీళ్లు ఉన్నాయా? వంటి అంశాలను నిపుణులు అధ్యయనం చేస్తారు. తద్వారా సొరంగం తవ్వకాలకు ఎలాంటి టెక్నాలజీ వినియోగించాలో సిఫారసు చేస్తారు.

### సీఎం పర్యటనపై ఆసక్తి

నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్‌బీసీ పనుల పునరుద్ధరణకు కీలక సర్వే జరగనున్న నేపథ్యంలో నాగర్‌కర్నూలు జిల్లా నల్లమలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నప్పటికీ సోమవారం ఆయన ఇక్కడకు రానుండడం ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయన మన్నెవారిపల్లికి చేరుకోనున్నారు. అక్కడ పార్టీ అచ్చంపేట నాయకులతో సమావేశమైన తర్వాత సర్వే పరిశీలనలో పాల్గొంటారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడతారు.

# హైడ్రా అరాచకాలకు పాల్పడుతోంది..

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా అరాచకాలకు పాల్పడుతోందంటూ కేటీఆర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. "కేసీఆర్ హయాంలో ఎక్కడచూసినా కట్టడాలే కనిపిస్తాయి. హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాం. అమెరికా వైట్‌హౌసను తలదన్నేలా రాష్ట్ర సచివాలయం, దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు ఇలా ఎన్నో నిర్మించాం. కానీ రేవంత్‌రెడ్డి గత రెండేళ్లలో కూలగొట్టడమే తప్ప కొత్తగా నిర్మించిందేమీ లేదు. హైడ్రాపై భట్టి విక్రమార్క ఇచ్చిన ప్రజంటేషన్‌లో చాలామంది బిల్డర్ల పేర్లు చెప్పారు. వారెవరినీ ఇబ్బంది పెట్టలేదు. కానీ పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపి కూలగొట్టి, వారికి నీడలేకుండా చేశారు. కొండాపూర్‌లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న కొందరికి గతంలో ప్రభుత్వం ప్లాట్లు ఇచ్చింది. ఇప్పుడు హైడ్రా వారిని కూడా వెళ్లగొట్టింది. హైడ్రా చ్టేసది న్యాయమే అయితే.. ముందుగా నోటీసులు ఎందుకు ఇవ్వరు, బాధితులు చూపుతున్న పేపర్లను ఎందుకు పరిశీలించరు? ప్రభుత్వానికి అంతా సమానమైతే పెద్ద వాళ్ల జోలికి ఎందుకు వెళ్లడం లేదు? మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెరువును పూడ్చి ఇల్లుకట్టారు. మరో మంత్రి వివేక్ కూడా హిమాయత్‌సాగర్ చెరువు వద్ద ఇల్లు కట్టుకున్నారు. రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ లోపల ఇల్లుకట్టారు. వారి ఇళ్లను కూల్చేదమ్ము హైడ్రాకు ఉందా?" అని కేటీఆర్ నిలదీశారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెరువుల్లోనే ఇళ్లు కట్టుకున్నారని, వారికి నోటీసులు ఇచ్చే దమ్ము అధికారులకు ఉందా అని ప్రశ్నించారు. కాగా, బీజేపీ నేత, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఆదివారం తెలంగాణభవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎసలో చేరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపుతోనే కాంగ్రెస్ అరాచకాలకు అంతమని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్ నోట్లతో ఓట్లు కొనాలనుకుంటోంది

విద్యావంతులు ఎక్కువగా ఉండే హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక్కరు ఓటు వేయకున్నా కాంగ్రెస్ రిగ్గింగ్ చేసి ఆ ఓట్లు వేసుకుంటుందని ఆరోపించారు. ఆదివారం షేక్‌పేటలోని ఆదిత్య ఇంప్రెస్, సత్య గేటెడ్ కమ్యూనిటీల్లో నిర్వహించిన సమావేశాల్లో కేటీఆర్ మాట్లాడారు. తాము పదేళ్లలో పేదల కోసం, హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. మరోవైపు.. కాంగ్రెస్ గూండాలు మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి, దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావుతో ఫోన్‌లో మాట్లా డి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి గూండాల రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు.

# భారత్‌దే వన్డే ప్రపంచ కప్

మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో అత్యధిక స్కోరు (314/9) సాధించిన రెండో జట్టుగా భారత్. 2022 ఫైనల్లో ఇంగ్లండ్‌పై ఆసీస్ 356/5 స్కోరుతో టాప్‌లో ఉంది.

ఒకే వరల్డ్‌కప్ (పురుషుల, మహిళల) సెమీస్, ఫైనల్లో శతకాలు బాదిన రెండో ప్లేయర్‌గా వోల్వార్ట్. 2022లో అలీసా హీలీ మొదట ఈ ఫీట్ సాధించింది. అలాగే మహిళల వన్డేల్లో ఎక్కువ శతకాలు (8) బాదిన రెండో కెప్టెన్‌గా నిలిచింది. మెగ్ లానింగ్ (11) టాప్‌లో ఉంది.

(మొదటి పేజీ తరువాయి)

**నవీ ముంబై:** భారత మహిళల క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం మొదలైంది. కోట్లాది క్రీడాభిమానుల కోరిక ఫలించిన వేళ.. వన్డే వరల్డ్‌కప‌లో భారత జట్టు నయా చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో నెగ్గిన హర్మన్‌ప్రీత్ సేన మొట్టమొదటిసారిగా విశ్వక‌పను అందుకుంది. ఓపెనర్ షఫాలీ వర్మ (78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87బీ 2/36), దీప్తి శర్మ (58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 58బీ 5/39) ఆల్‌రౌండ్‌షోతో భారత్‌కు చిరస్మరణీయ విజయాన్నందించారు. అటు దక్షిణాఫ్రికా కెప్టెన్



వోల్వార్ట్ (98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్‌తో 101) శతక పోరాటానికి సహకారం కరువైంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగులు చేసింది. మంధాన (58 బంతుల్లో 8 ఫోర్లతో 45) రాణించింది. ఖాకాకు మూడు వికెట్లు దక్కాయి. ఛేదనలో దక్షిణాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. డెర్క్‌సెన్ (35) ఫర్వాలేదనిపించింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా షఫాలీ, ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా దీప్తి శర్మ నిలిచారు. అంతకుముందు మ్యాచ్ సమయానికి భారీ వర్షం కురవడంతో టాస్ కూడా వీలు పడలేదు. అనంతరం రెండు గంటలు ఆలస్యంగా సాయంత్రం 5 గంటలకు మ్యాచ్‌ను ఆరంభించారు.

### వోల్వార్ట్ సెంచరీ బాదినా..:

భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా ఓపెనర్ వోల్వార్ట్ ఒంటరి పోరాటం సాగించింది. కానీ కీలక సమయంలో వికెట్లు తీసిన స్పిన్నర్లు షఫాలీ, దీప్తి




శర్మ ప్రత్యర్థికి చెక్ పెట్టారు. తొలి 5 ఓవర్లలో 18 పరుగులే చేయగా.. ఆ తర్వాత వోల్వార్ట్ బౌండరీల జోరుకు పవర్‌ప్లేలో 52 పరుగులు సాధించగలిగింది. అయితే లేని పరుగు కోసం వెళ్లి ఓపెనర్ బ్రిట్స్ (23) అమన్‌జ్యోత్‌తో రనౌటైంది. ఇక శ్రీచరణి తన తొలి ఓవర్‌లోనే బాష్ (0) వికెట్ తీసి మరింత జోష్ నింపింది. ఈ దశలో లూస్‌తో కలిసి మూడో వికెట్‌కు వోల్వార్ట్ 52 పరుగులు జోడించింది. మరోవైపు పార్ట్‌టైమ్ స్పిన్నర్ షఫాలీకి బంతినిచ్చిన కెప్టెన్ హర్మన్ ఫలితం సాధించింది. చక్కగా కుదురుకున్న లూస్ (25)తో పాటు కీలక కాప్ (4)ను వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చడంతో భారత శిబిరంలో సంబరాలు నెలకొన్నాయి. ఆ తర్వాత జాఫ్టా (16) స్పిన్నర్ దీప్తికి చిక్కింది. ఇక వోల్వార్ట్‌ను 42వ ఓవర్‌లో దీప్తి అవుట్ చేయడంతో స్టేడియం హోరెత్తింది. అమన్ ఈ క్యాచ్‌ను రెండో ప్రయత్నంలో అద్భుతంగా పట్టేసింది. అదే ఓవర్‌లో ట్రియాన్ (9) ఎల్బీగా వెనుదిరిగింది. దీంతో 221 రన్స్‌కే 8 వికెట్లు పడగా.. మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపింది. చివరి రెండు వికెట్లు సైతం నాలుగు పరుగుల వ్యవధిలోనే నేలకూలడంతో భారత్‌కు అద్భుత విజయం దక్కింది.

### శతక భాగస్వామ్యంతో ఆరంభం:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ షఫాలీ మెరుపులు.. మధ్య ఓవర్లలో దీప్తి శర్మ సంయమన ఆటతీరు.. చివర్లో రిచా ఘోష్ ఎదురుదాడితో 300 స్కోరు దరిదాపుల్లోకి రాగలిగింది. మంధాన దూకుడుగా ఆడకుండా షఫాలీకి సహకరించింది. ఇద్దరి ఆటతీరుతో తొలి వికెట్‌కు 104 పరుగుల శతక భాగస్వామ్యం జత చేరింది. ప్రతీకా గాయంతో ఏకంగా జట్టులో చోటు దక్కించుకున్న షఫాలీ కీలక ఫైనల్లో దుమ్ము రేపింది. దీంతో పవర్‌ప్లేలోనే భారత్ 64 పరుగులతో







జోరు మీద కనిపించగా, ఈ స్థితిలో 320ం స్కోరు ఖాయమనిపించింది. కానీ ఆ తర్వాత పిచ్ నెమ్మదించడంతో స్పిన్నర్లు ప్రభావం చూపి పరుగులకు ముకుతాడు వేశారు.

అటు 18వ ఓవర్‌లో మంధాన వెనుదిరిగింది. 56 పరుగుల వద్ద షఫాలీ క్యాచ్‌ను బాష్ వదిలేసింది. కానీ రెండో వికెట్‌కు 62 పరుగులు జత చేరాక షఫాలీ, జెమీమా (24)లను పేసర్ ఖాకా వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన దీప్తి జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. దీప్తితో కలిసి నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం అందించిన హర్మన్ (20)ను స్పిన్నర్ ఎంలబా దెబ్బతీసింది. అనంతరం అమన్‌జోత్ (12) అవుటయ్యాక క్రీజులోకి వచ్చిన రిచా సిక్సర్‌తో ఖాతా తెరిచింది. ఖాకా ఓవర్‌లో సిక్సర్ బాదాక తన క్యాచ్‌ను డీప్‌స్క్వేర్‌లో బాష్ వదిలేసింది. అయితే ఎక్కువసేపు క్రీజులో నిలువకుండా తను 49వ ఓవర్‌లో ఖాకాకే చిక్కడంతో భారత్ ఆశించిన స్కోరుపై ప్రభావం పడింది. ఆరో వికెట్‌కు రిచా–దీప్తి 47 పరుగులు సమకూర్చారు. ఇక అర్ధసెంచరీ పూర్తి చేసిన దీప్తి ఇన్నింగ్స్ చివరి బంతికి రనౌటైంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## “సేవా స్ఫూర్తితో సాగిన రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన”

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్న కరసేవకుల జ్ఞాపకార్థంగా ఆదివారం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. అవసరమైన రోగుల ప్రాణాలను రక్షించేందుకు స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడం ద్వారా వారి త్యాగాన్ని స్మరించుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ శిబిరంలో మొత్తం 72 మంది దాతలు, స్వచ్ఛంద సేవకులు మరియు సమాజ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య ప్రోటోకాల్‌లను పాటిస్తూ వైద్య బృందాలు రక్త సేకరణను సురక్షితంగా, సజావుగా నిర్వహించాయి. ఈ మానవతా కార్యక్రమానికి తమ మద్దతు మరియు భాగస్వామ్యాన్ని అందించినందుకు పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన రక్త యూనిట్లు గుర్తింపు పొందిన రక్త బ్యాంకులకు అందజేసి, అత్యవసర మరియు వైద్య అవసరాల కోసం వినియోగించబడతాయి అన్నారు.

## మత్స్యగిరిగుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్

**వలిగొండ, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** యాదాద్రి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురంలో గల మత్స్యగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధన ,మూర్తి కుంభారాధన, చతుస్థానార్చన, నిత్య హెూమాలు , పూర్ణహూతి నిర్వహించారు .అనంతరం హనుమత్ వాహనం మాడవీధులలో



కళాకారుల నృత్య ప్రదర్శనతో ఊరేగింపు చేసి బలిహరణ నివేదన తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరిగుట్ట దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు ఆరూరు వెంకటేష్, రేఖల ప్రభాకర్, బండి రవికుమార్, గుండు జగన్మోహన్ రెడ్డి, ఈతాప రాములు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, నవంబర్ 02 (వార్త వేదిక సూర్య):** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన స్వామివారి కల్యాణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ



కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణరావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి చిట్టిబాబు డబ్బా రాజేష్ తదితరులు ఉన్నారు

## కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు ఆహ్వానం

**ఎల్‌బి నగర్, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ నెల 5న జరగనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు హాజరుకావాలని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఈవో లావణ్య



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త మధుసాగర్, చైతన్యపురి డివిజన్ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభ విజయవంతం చేయాలని సిపిఐ నేతల పిలుపు

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజేంద్రనగర్ మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సిహెచ్. నర్సిరెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో సిపిఐ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని, ఆ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని వారు తెలిపారు. ఈ సభ విజయవంతం కావడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించి ఇప్పటి నుంచే గ్రామ, మండల స్థాయిలో శాఖ సమావేశాలు, సెమినార్లు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.

మండలంలో ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచిస్తూ, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని జంగయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, మండల కార్యదర్శి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ. రియాజ్, జిల్లా సమితి సభ్యులు కన్యగారి లక్ష్మి, మండల సహాయ కార్యదర్శి ఎస్కే షఫీ, రాజేంద్రనగర్ మండల కార్యాలయ కార్యదర్శి




జి. సత్యం, చింతల్ మెట్ కార్యదర్శి సయ్యద్ ఖాజా, మండల కౌన్సిల్ సభ్యులు ఎస్. గంగారం, ఎం. రామచంద్రయ్య, నాగార్జున చారి, ఎర్రబోడ కార్యదర్శి పాండు, రేష్మ మౌనిక, బండారి శాంతమ్మ, ఊర్మిళ, బుజ్జి, శాలిని, వాణి, భవాని, ఎస్. కొండన్న, ఆంజనేయులు, ఖలీల్, ఎర్రబోడ కృష్ణ, మొగులయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.






# 168 బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం

**- ప్రజల నుండి విశేష స్పందన**

**- రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండు యాదవ్**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఆదివారం నాడు రెహమాత్ నగర్ డివిజన్ 168 బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం ఘనంగా నిర్వహించారు.ప్రచారంలో పాల్గొన్న నాయకులు ప్రజలను నేరుగా కలుసుకొని అభ్యర్థి అభివృద్ధి దిశగా చేపట్టిన కృషిని వివరించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చగల నాయకుడిగా లంకల దీపక్ రెడ్డిని అభివర్ణించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండు యాదవ్ మాట్లాడుతూ... ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండు యాదవ్ మాట్లాడుతూ... “జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం లంకల దీపక్ రెడ్డి నాయకత్వం అత్యంత అవసరం. ఆయన ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు. ప్రజల ఆశీస్సులతో ఈసారి చరిత్రాత్మక విజయం సాధిస్తాం. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన చూస్తుంటే, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తోంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ కోఆర్డినేటర్ వెంకట స్వామి గౌడ్, రెహమాత్ నగర్ కోఆర్డినేటర్ సబరీత్ సింగ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు,నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు విద్యుత్ కార్యాలయంలో ఎస్.పి.ఎం. సెంటర్ లో విద్యుత్ షాక్‌తో భాస్కర్ రెడ్డి అనే కార్మికుడు ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన భాస్కర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్ ఫార్మర్ రిపేరింగ్ సెంటర్లలలో పనిచేసే ఎస్.పి.ఎం. కార్మికులు, ఆ కార్మికుడి స్వ గ్రామమైన ఆత్మకూరు (ఎం) పారుపల్లి గ్రామంలో ఆదివారం నాడు రూ.35,000 రూపాయలు అందజేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పలువురు ఎస్.పి. ఎం.లు మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రమాదాల భారిన పడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలతో ఆయా ఎస్.పి.ఎం సెంటర్‌లలో ఎస్.పి.ఎం.లు పనిచేయాలని తీర్మానించుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఎం. కార్మికులు ఈద వీరయ్య, జిడుగు సోమయ్య,ఎర్ర వెంకట్ రెడ్డి,, కొణతం వెంకట్ రెడ్డి, సుంకరి నవీన్, ఇదునూరి గణేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.







# ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో రెండవ రోజు కొనసాగుతున్న క్రీడోత్సవాలు



**మొయినాబాద్ మున్సిపాలిటీ నవంబర్ 02 ( వార్తా వేదిక సూర్య ):** క్రీడోత్సవాల్లో విద్యార్థులు ఎంతో చురుకుగా ఆసక్తి చూస్తున్నారని ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు అన్నారు మండల పరిధిలోని హిమాయత్ నగర్ మున్సిపాలిటీ గండిపేట గల ఎన్టీఆర్ కుటీరంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో రెండవ రోజు విద్యార్థులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గెలుపే లక్ష్యంగా గెలుపు కోసం ఆసక్తి పడు తున్నారు ఈ సందర్భంగా విద్యాసంస్థల విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానవంతులుగా ఎదిగేందుకు పోటీ తత్వం ఎంతో అవసరం అన్నారు అలాంటి విద్యార్థులను ప్రతిభ కనబరిచే వారిని వెలికి తీసేందుకే క్రీడ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు ముచ్చటగా రెండో రోజు క్రీడోత్సవాలు అభినందనీయం అన్నారు క్రీడోత్సవాల్లో జిల్లా స్థాయి నుంచి 34 పాఠశాలల జట్టులు దాదాపు 2800 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యా సంస్థల డీన్ డాక్టర్ ఎం. వి. రామారావు. డైరెక్టర్వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జోజిరెడ్డి, ఏవో సురేష్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ మట్టయ్య,, విద్యార్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ నిదర్శనం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**




**రామన్నపేట, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ రాష్ట్రంలో నిరూపించి చూపామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు.వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై జహంగీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం 64వేల పేద కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు అందించి తీవ్ర పేదరికన్ని జయించి దేశంలోనే అగ్రస్థానంలో కేరళ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశం ముందు సగర్వంగా ప్రకటించిందని, బీజేపీ అధికారం ఉన్న భారతదేశం బంగ్లాదేశ్ కన్నా కింది స్థాయికి వెళ్లిందని ఇదే కమ్యూనిస్టులకు–బీజేపీకి ఉన్న తేడా అని అన్నారు. అందుకే తాత్కాలిక తాయిలాలు కాకుండా శాశ్వతంగా ప్రజలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మోసం చేసి అమలుకాని హామీలిచ్చి ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న బూర్జువా పాలకులకు ఇది చెంప పెట్టు లాంటిదని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలిచే కమ్యూనిస్టులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతీ గ్రామం ఓ కేరళలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు, బర్ల బాబురావు, కర్రె బాలయ్య, పున్న దత్తద్రి, ఆవనగంటి స్వామి, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల నవీన్, అంకేం నాగరాజు, అవనగంటి హరీష్, తాటిపాముల మహేష్,బిక్షం, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి




**భువనగిరి, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల మరియు పట్టణ సమితిల సమావేశం మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వై దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడటానికి వామపక్ష ప్రజాతంత్ర శక్తులు కోరుకుంటున్నవని, ఈ నేపథ్యంలో డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే శత వసంతాల బహిరంగ సభకు జిల్లా నుండి 5000 మందిని సమీకరించాలని పిలుపునిచ్చారు.యూపీఏ 1 ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ కృషిచేసిందని అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షలకు పైగా కుటుంబాలు కోటి ఎకరాల భూమిపై హక్కు పొందేందుకు సిపిఐ పోరాడిందని అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ 2014 లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తాం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం లాంటి ప్రజాకర్షక నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయడం లేదని దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చ గొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని విమర్శించారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య ,నాయకులు చొప్పరి సత్తయ్య ,బబ్బూరి అంజమ్మ, మరిపెల్లి రాములు, బద్దం వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, కూరాకుల అబ్బులు ,బింగి కృష్ణ, ఎదునూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, నవంబర్ 02 (వార్త వేదిక సూర్య):** కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాడ కృష్ణారావు ఆదివారం రోజున పరిశీలించారు, కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ మెట్టుపల్లి మండలంలోని వేంపేట మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామాలలో పర్యటించి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు చిట్టాపూర్ గ్రామంలో చెరుకు పంటను పరిశీలించారు అనంతరం జువాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారండి మూసి వేసిందని దానివల్ల ఈరోజు రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఈరోజు రైతులకు ఈ అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేదు కాదని పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వారని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతారని వారు అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాని దని జవ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్నివిధాల ఆదుకుంటుం దని తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు పర్యటనలో కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ఫ్ అధ్యక్షులు నాయని సురేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి యతి రాజం నరసయ్య కాంగ్రెస్ నాయకులు అంత డపు లు నరసయ్యకొత్తపెల్లి రాజారెడ్డి యిట్టేది శంకర్ డబ్బా రాజేష్ చిట్టిబాబు షేక్ మహ్మద్ ఆయా గ్రామాలలోని రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల్లోని నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# బీజేపీపై అసత్య వాఖ్యలకు నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

**మోత్కూరు, నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** బిజూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాకిస్తాన్ పేరును అనుసరించి బీజేపీపై అనవసరమైన, అబద్ధపు ఆరోపణలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం నాడు మండలంలోని పాటిమాట్ల ఎక్స్ రోడ్ (చౌరస్తా) వద్ద భాజపా మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ విద్య, వైద్య ఉపాధి, వ్యవసాయ రంగాలలో భాజపానే దేశవ్యాప్తంగా విప్లవ మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. దేశంలో పేద ప్రజలకు అన్యాయం కాకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా కృషి చేస్తుంది భాజపానే నని...తమ పార్టీ ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన కాదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి చేసిన తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల నర్సిరెడ్డి, లేల్లెంల బాల నర్సయ్య, గుంటి సతీష్, మండల నాయకులు బండ నర్సిరెడ్డి బండారి నరేష్, కడమంచి సైదులు, ఇట్టబోయిన ఆంజనేయులు,నర్సింగ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర సలహాదారులు**

**మోత్కూరు, నవంబర్ 02 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర సలహాదారులు సూరోజు జయప్రకాశ్ నారాయణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని కోరారు..ఆదివారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు పరిధి ఉంధని జిల్లాలో మెజార్టీ ప్రజలైన బీసీలు జిల్లా నుండి జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో ప్రజాప్రతినిధులుగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకరావడం కోసం బడుగు బలహీన వర్గాలు, పార్టీ బాధ్యతలను భుజాలపైన వేసుకొని, తమ రక్తాన్ని చెమటగా మార్చుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడంలో విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు.. 2023 సాధారణ ఎన్నికల్లో బిసిలకు అనుగుణంగా ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా అవకాశం ఇవ్వలేదని కనీసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్టువంటి 33 జిల్లాలలో కాంగ్రెస్ జిల్లా కమిటీ లో సగభాగం బీసీలకు అధ్యక్ష బాధ్యతలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకొని సామాజిక న్యాయాన్ని పాటించాలని కోరారు.

మెజార్టీలుగా ఉన్న బీసీలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు సగభాగం ఇవ్వకపోతే రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం,ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఆలోచన చేసి బీసీలకు అవకాశం కల్పించాలన్నారు.




# వ్యాపారులను వేధిస్తున్న చెన్నూరు మున్సిపల్ కమిషనర్

**చెన్నూర్,నవంబర్ 2(వార్త వేదిక సూర్య):** చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారులను వేధింపులకు గురి చేస్తున్న మున్సిపల్ కమీషనర్ మురళకృష్ణ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు బిఎంఎస్ యూనియన్ నాయకులు, భారతీయ మజ్దూర్ సంఘ్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్ ఆధ్వర్యంలో నల్ల





బ్యాడ్జిలు ధరించి శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజుయాదవ్ మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్ నుండి బ్రతుకుదెరువు కోసం పలు రాష్ట్రాల నుండి వలస వచ్చి పట్టణంలో ప్రతి సంవత్సరం చలికాలంలో దుస్తులు, స్వెటర్లు రగ్గులు, చెద్దర్లు, అమ్ముకొని కుటుంబాలను కుటుంబాలను పోషించుకుందామని ఆశతో వ్యాపారం చేస్తుంటే, అమ్ముకునే చిరు వ్యాపారులను పెద్దమొత్తంలో డబ్బులు ఇవ్వాలని లేదంటే వ్యాపార సామాగ్రిని జేసిబీతో తొలగించి డంప్ యార్డ్ కు తరలిస్తానని, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తరచూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమీషనర్ అక్రమాలపై, ఆగడాలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ చేపట్టి కమీషనర్ పై శాఖపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యదర్శి రాజు యాదవ్, ఆర్గనైజర్ రత్నాకర్ మహదేవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం రాజమల్లు, రాజు మధ్యప్రదేశ్ వ్యాపారులు విజయ్, సాగర్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

**- ఎకరాకు రూ 50 వేల నష్టపరిహారం చెల్లించాలి: సిపిఎం డిమాండ్**

**చెన్నూర్, నవంబర్ 02. (వార్త వేదిక సూర్య):** సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కరింభీ అధ్యక్షతన చెన్నూర్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరు. ఈ సందర్భంగా సంకె రవి జిల్లా కార్యదర్శి,




బోడంకి చందు మండల కార్యదర్శి మాట్లాడుతూ... రైతాంగం అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టపడి పంటలు వేశారు. అకాల వర్షాలు, తుఫాన్ల మూలంగా పంటలు తీవ్రంగా నష్టపోయిన రైతులు చేతికొచ్చిన పంటలు కండ్ల ముందే నీటి పాలు కావడంతో తెచ్చిన అప్పులు ఎలా చెల్లించాలనే దిగులుతో రైతులు ఆందోళన చెందు తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవడానికి నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. పత్తికి ఎకరానికి రూ 50,000, వరికి రూ 50,000 లు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వాలు, జిల్లా అధికార యంత్రాంగం పట్టించు కోకపోతే ఆందోళన కార్యక్రమాలకు రైతాంగం సిద్ధం కావాలని సిపిఎం పిలుపు నిస్తోంది తెలియజేసారు. ఈ సమావేశంలో దాసరి రాజేశ్వరి, సీపీఎం సీనియర్ నాయకులు సామల ఉమారాణి, సిడం సమ్మక్క, కుందరపు చంద్రన్న, బండారి రాజేశ్వరి, తుమ్మ రేణుక, అనసూర్య, విజయ, దుర్గక్క తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటనకు వెళ్తున్న వి.హెచ్.పి మండలం అధ్యక్షుడు మోహన్ రెడ్డి దంపతులకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, నవంబర్ 02 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల కేంద్రానికి చెందిన విశ్వహిందూ పరిషత్ (వి.హెచ్.పి) . మండల అధ్యక్షులు జక్కా మోహన్ రెడ్డి దంపతులు ఆదివారం నాడు మోత్కూరు నుండి హైదరాబాద్ మీదుగా ఆస్ట్రేలియా పర్యటన వెళ్తున్నారు. ఆ దంపతుల పర్యటన విజయవంతం ముగించుకొని



స్వదేశానికి క్షేమంగా రావాలని కోరుతూ స్థానికులు ఈ దంపతులను శాలువా”లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల రాష్ట్ర నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, స్థానికులు నాయకులు దొంతి నర్సింహ్మా రెడ్డి,గౌరు శ్రీనివాస్,సజ్జనం మనోహర్, బిరుదు శ్రీను, బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ దుదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** దేవరకొండ పట్టణానికి చెందిన శ్రీ ఉప్పు వెంకటనారాయణ కుమారుడు సాయి ప్రకాష్ & శ్రీజ గార్ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఈ రోజు దేవరకొండ లో ముదిగొండ రోడ్ లో గాలా శ్రీ సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నర్సింహా , టీపీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మెన్ డాక్టర్ దుదిపాల వేణుధర్ రెడ్డి మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్ , పనుగంటి మల్లయ్య వాస వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పేదవాళ్ళను భక్షిస్తూ, పెద్దోళ్లని రక్షిస్తూ..

**దేవరకొండ, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

కాంగ్రెస్ ప్రభుత్వం 'హైడ్రా' పేరుని అడ్డం పెట్టుకొని పేదవాళ్ళు ను భక్షిస్తూ, పెద్దోళ్లని రక్షిస్తూన్న తీరును తీవ్రంగా ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని



గాజులరామారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 11ఎకరాల భూమి దగ్గర నిరసన తెలియజేసిన బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..

## బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి

### జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి సునీతకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుప్పల, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. ఆదివారం బోరాబండా డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి



మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుపై ఓటెయ్యాలని ఓటర్ల ను కోరారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు బండారు చంద్రయ్య,బొడ్డు సతీష్, ఆదేపు సురేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## సూర్యాపేట మొబైల్స్ అండ్ ఆన్లైన్ సర్వీస్ ఘనంగా ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ మెయిన్ రోడ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన "సూర్యాపేట మొబైల్స్ అండ్ ఆన్లైన్ సర్వీస్" ను సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి ఘనంగా ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆధునిక సాంకేతిక యుగంలో మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ సేవలు ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగమయ్యాయని, ఈ తరహా సర్వీస్ సెంటర్‌ల ద్వారా ప్రజలకు అన్ని రకాల



మొబైల్ రిపేరింగ్ సేవలు, ఆన్‌లైన్ ఫెసిలిటీస్ ఒకే చోట అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. యువత వ్యాపార రంగంలోకి అడుగుపెడుతూ స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగడం ప్రోత్సా హకరమని పేర్కొన్నారు.




కార్య క్రమంలో షాప్ నిర్వాహకులు సందన బోయిన మధు, షేక్ అబ్దుల్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. అంజాద్ అలీ, అయు ఖాన్, నూర్ భాషా సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, లక్ష్మణ్, మురళి, శ్రీను, చందన్, బిక్షం, ఇండ్ల వీరయ్య, కోలా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ వేడుకలో స్థానిక వ్యాపారులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యోగేంద్రనాథ్ విశేష కృషి చేశారు

### - మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి




**నల్లగొండ,నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నలగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చొల్లేటి యోగేంద్రనాథ్ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన 42 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో యోగేంద్రనాథ్ విశేష కృషి చేశారని అందరూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంపుదలలో కృషి చేస్తూ పనిచేయాలని, ప్రభుత్వ బడి పేదల బడి కాదని, అన్ని వర్గాల ప్రజలు చదివే బడి అని, ఇటువంటి బడులను సంస్కరించడంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంబిస్తుందని, పిల్లలు ఉన్న ఆవాసాలలో బడులు లేవని, బడులు ఉన్నచోట పిల్లలు లేరని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక అనేక వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాదులో ఎల్కేజీ కి 8 లక్షల ఫీజు వసూలు చేయడం దారుణమని, ప్రవేట్ బడులలో ఏసి సౌకర్యాన్ని కల్పించినంత మాత్రాన విద్యా ప్రమాణాలు ప్రమాణాలు మెరుగు పడయని, సమాజంలో అంతరాలు పోవాలంటే అందరికి సమానమైన నాణ్యమైన విద్య ప్రభుత్వ రంగంలోనే సాధ్యమని ప్రైవేట్ బడులలో ఎన్రోల్మెంటు పెరగకపోతే టీచర్ల మీద ఆ నెపాన్ని నెట్టివేయడం సరికాదని, వందమంది లో 60 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదివించాలంటే అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 60 శాతం రెండే బిల్డింగ్లలో నడుస్తున్నాయని అటు వంటి వ్యవస్థను తొలగించాలని, వాటిని బాగు చేసేది చదువు కాదని, ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలను, ఉపాధ్యాయులను నియమించినప్పుడే విద్యాభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వాలు వృధా ఖర్చులు చాలా రకాలుగా చేస్తున్నదని, వృధా ఖర్చులను తగ్గించినట్లయితే ప్రభుత్వ విద్యారంగానికి ఎక్కువ నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందని, రాజ్యాంగంలో ఆర్టికల్ 21 లో ఆర్థిక సామాజిక అసమానతలు తొలగాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారని సమాజంలో అంతరాలు తొలగాలంటే పిల్లలందరూ ఒకే బడిలో నీ చదవాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కేయఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వం విద్యకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించాలని అన్నారు.ఈ సమావేశానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటేశం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ,రాష్ట్ర సహకార శాఖ రిటైర్డ్ అడిషనల్ రిజిస్టర్ సొల్లేటి బాలరాజు, తెలంగాణ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా సమగ్ర శిక్ష నల్లగొండ జిల్లా ఏయంవో ఆర్ రామచంద్రయ్య, శిక్ష సీఎంవో కే రవీందర్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నడపరాజు వెంకన్న, సన్మాన గ్రహీత గురువు సీనియర్ రిటైర్డ్గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగరాజు లక్ష్మీనరసింహారావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొండ కింది అంజిరెడ్డి, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, చందంపేట ఎంఈఓ పగిడిపాటి నరసింహ, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ , సిహెచ్ రామలింగయ్య, కొమ్మరాజు సైదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

తిప్పర్తి టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎండి కైరుద్దీన్ స్వాగతం పలకగా, ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# కొండమల్లేపల్లి మండలంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలు

### - పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**దేవరకొండ, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

కొండ మల్లేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పలు గ్రామాలు ఫకీర్ పురం రాంపురం నేనావత్ తండా చిన్ననేనిపల్లి నేటి వల్ల కురిసిన ముంతా తుఫానులకు దెబ్బతిన్న ఒరిస్సేన్లను పరిశీలించగా నష్టపోయిన రైతులతో మాట్లాడటం జరిగింది రాంపురం నేనావత్ తండా గ్రామానికి చెందిన రవి రాము తండ కు సంబంధించిన పది కుటుంబాలు రైతులు ఇటీవల కురిసిన వర్షానికి సర్వేనెంబర్ 538 539 540 546 సర్వే నెంబర్లు సుమారు. 70 ఎకరాలు పంట చేస్తే 40 ఎకరాలు. అకాల వర్షాలకు. కిందపడి దెబ్బ దెబ్బతిన్నాయని. రైతులు తెలిపారని వారందరినీ కలిసి ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఎకరానికి సుమారు 40000 రూపాయలు పెట్టుబడి పెట్టి పది పదిహేను రోజుల్లో పంట చేతికి వచ్చే తరుణంలో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు గాలికి వరి పంట పొలాలు కిందపడి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది.

రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో నష్టపోవడంతో అప్పుల పాలైన రైతులు తీవ్రమైన ఆందోళన ఆవేదనతో గురి అవుతున్నారని వెంటనే ప్రభుత్వం సహాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కదిలి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000. ముప్పైవేల వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కావలి కృష్ణయ్య కొండం మల్లెపల్లి వ్యవసాయ కాని సంఘం మండల నాయకులు



అందుగుల కేశవులు పీఏ పల్లి మండల బాధ్యులు దేవయ్య రైతులు రవి కుర్ర దేవి లక్ష్మణ్ పాండు చందా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







# కార్తీక మాసం ప్రత్యేక పూజలు

**నల్లగొండ,నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** కార్తీక మాసం సందర్భంగా ఆదివారం స్థానిక గిరకభావి గూడెం వద్ద ఉన్న వైదిక యోగ ఆరోగ్య కేంద్రం ఆశ్రమంలో ఉసిరి చెట్టు వద్ద సత్య నారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి, రమాదేవి, నిర్మల,ప్రీతీ, పద్మ, సాయి శ్రీ, వెన్నెల, పద్మావతి,రాధిక, సుజాత, చొక్కారపు వెంకటేశ్వర్లు, ఏచూరి ద్రోన్ కుమార్, మిర్యాల దేవేందర్, వినోద్, కరుణాకర్ గురూజీ, భూపాల్ రెడ్డి, నవీన్, మమతా, భవాని, కవిత తదితరులు పాల్గొన్నారు. వీటి కాలనీలో.. కార్తిక సందర్భంగా వీటి కాలనీలో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల శ్రీనివాస్, రచన,బండారు ప్రసాద్, భావన శ్రీనివాసరావు, లవ కుమార్, సంతోష్, డాక్టర్ కజం సందీప్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఆలంపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక : రహ్మాత్ నగర్ డివిజన్‌లోని ఎన్నికల ప్రచారం

**దేవరకొండ, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మమత్ నగర్ డివిజన్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తూ, బస్తీ లో ఉన్న చర్చ్‌లో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించి,నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో





గెలిపించాలని క్రిష్టియన్ సోదర సోదరీమణులకు అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాను. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. చేతి గుర్తుకు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థించడం జరిగింది. జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని



మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతాం. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, సీసీ కెమెరాలు, వైఫై జోన్లు అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆత్మహత్యానికి పాల్పడిన గిరిజన మహిళ మాధవిని వేధించిన ఉపాధ్యాయులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

**- వడ్డెర సంఘం దేవరకొండ డివిజన్ ఉపాధ్యక్షులు ఇరిగిదిన్న కృష్ణ డిమాండ్**



**దేవరకొండ, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** ఆత్మహత్య యత్నానికి పాల్పడిన గిరిజన గురుకుల పాఠశాల గిరిజన విద్యార్థి మాధవి ఆత్మ హత్యాయత్నానికి గల కారణాలను సంబంధిత అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వడ్డెర సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు మరియు బిసి సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ డిమాండ్ చేశారు గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి మాధవి టార్చర్ పెట్టిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలి 31. 10. 25 నాడు సభావాత్ మాధవి పదవ తరగతి గురుకుల పాఠశాలలో అక్కడ కొంతమంది అధికారులు స్టాప్ వేధింపులే కారణం జరిగినందున డెటాల్ తాగి ఆత్మహత్యానికి ప్రయత్నించింది ఇప్పటి నుండి ఇలాంటి సంఘటన జరిగితే వడ్డెర సంఘం తరఫున బీసీ సంఘం తరఫున గురుకుల పాఠశాలలను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.. వడ్డెర సంగం నియోజకవర్గం అధ్యక్షులు బీసీ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇరిగిన కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ధర్మయుద్ధం సభను విజయవంతం చేయాలి

**జేపీసీ రాష్ట్ర నాయకులు బరిగెల దుర్గాప్రసాద్**

**నల్లగొండ,నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):** బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జెఎసి మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని చండూరు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర నాయకులు బరిగెల దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ..90% ప్రజలు తమకు రావాల్సిన రాజ్యాంగ హక్కులను 10



శాతం లేని అగ్రవర్ణాల దగ్గర అడుక్కోవాల్సి వస్తుందని కాబట్టి ఈ 90% ప్రజలకు వారి హక్కులు & రాజ్యాధికారం సాధించుకునే సాధన నే ఈ జెఎసి కాబట్టి జేసీ ఆధ్వర్యంలో నవంబర్ 9వ తారీఖున నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే ధర్మయుద్ధం సభను పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు ఇరిగి సుధాకర్ , లింగయ్య, జేఏసీ చండూరు మండల్ నాయకులు ఇరికి శంకర్,దామేర శ్రీశైలం , బుష్పాక రాజేష్ ,పొట్టి పాక సుమన్,సిహెచ్ వెంకటేష్ , చిలుక రాజు శివ, మునుగోడు మండల నాయకులు లింగస్వామి గారు, గట్టుపల్ మండల్ నాయకులు మారయ్య గారు, నాంపల్లి మండల నాయకులు రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వరికి మరియు పత్తికి ఎకరాకు 30000 చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బల్కే సత్తయ్య, జాల సత్యనారాయణ, రైతుల నేలకు ఒరిగిన వరి, పత్తి, పంటలను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాను





కారణంగా మండలంలోని వరి పంటలకు మరియు పత్తి చేనులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరి చేలు నేల మీద పడడంతో వడ్లు, పొలాల్లోనే మొలకెత్తడం జరిగింది, ఆరుకాలం కష్టపడి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా తీవ్ర నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, బోయ మంకులు, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.









### కండ్లు బాగుంటే ఏపనైనా చేసుకోవచ్చు..

# ఇంకో 10 సంవత్సరాలు బతకొచ్చు

- ఎవరు అధైర్య పడొద్దు... కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా
- కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా
- నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో మున్సిపాలిటీ కేంద్రాలలో ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ
- ఇప్పటికే 9 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 పందికి కంటి పరీక్షలు నిర్వహించి 1330 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి
- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు 10వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో అన్ని మండలాలలో






కొనసాగుతోంది..

మొదటి విడత రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మున్సిపాలిటీలో నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండల కేంద్రంలో ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించారు... ఈ తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1330 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు..

ఆదివారం పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు... ఆరు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు





ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు...ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదింటి యువకుడి ప్రాణాలు కాపాడిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

- తన సొంత డబ్బు 12,50000 రూపాయలతో యువకునికి కార్పొరేట్ వైద్యం
- కామినేని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స(kidny transplantation Operation) చేయించిన రాజ్ గోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి చేసిన సహాయానికి జీవితాంతం రుణపడి ఉంటామంటున్న కుటుంబ సభ్యులు
- హర్షం వ్యక్తం చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు

**చౌటుప్పల్, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. కిడ్నీలు దెబ్బతిన్నా






యని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకడని డాక్టర్లు చెప్పారు.. కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని కూడా చెప్పారు.. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు.. నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు



చూడాలని ఆదేశించారు...

12.50 లక్షల రూపాయలను కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు.. చికిత్స అనంతరం ఆదివారం కామినేని ఆసుపత్రికి వెళ్లి గణేష్ బాగోగులు తెలుసు కున్నారు. గణేష్ కుటుంబ సభ్యులకు నేనున్నాను మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.. తన కుమారునికి సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించి కార్పొరేట్ వైద్యం అందించిన రాజగోపాల్ రెడ్డి గణేష్ తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరించారు.. నా కుమారునికి పునర్జన్మ ప్రసాదించావన్నారు

నెల్లి గణేష్కు సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదార స్వభావానికి సహాయం చేసే గుణానికి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# నిరుద్యోగ యువతను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- గడ్డం వెంకటేష్, షేక్ రియాజ్**

**చౌటుప్పల్, నవంబర్ 2(వాస్తవ వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్ అన్నారు. ఆదివారం అర్బన్ కాలనీలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మరిచి పరిపాలన సాగుతోందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగ యువతకు




నిరుద్యోగ భృతి క్రింద 4116 రూ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీని మర్చిపోయి ఇప్పుడు పరిపాలన చేస్తుంది అని వారు అన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను ఇప్పటివరకు ప్రకటించిన పరిస్థితి లేదని గత ప్రభుత్వ హయంలో వేసిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారు తప్ప కొత్తగా ఉద్యోగాలు ఇచ్చిన పరిస్థితి లేదని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు కోట సందీప్. ఎండి జావిద్. కొండోజు సాయికుమార్ చారి. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు నేహాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# వేసవిలో శక్తినిచ్చే డ్రింక్స్

ఎండతాపాన్ని తట్టుకోవడానికి, నీరసం రాకుండా ఉండటానికి, ఒళ్లు నొప్పులు రాకుండా, దాహాన్ని కంట్రోల్ చేయడానికి ఐదు జ్యూస్‌లున్నాయి. వాటిని ప్రతిరోజూ తీసుకుంటే, జీర్ణకోశం శుభ్రపడి ఆరోగ్యంగా ఉంటారు. వాటిని ఎలా తయారుచేయాలంటే...

* సగం యాపిల్, కొద్దిగా కొత్తిమీర, అర కీరదోస, ఒక టీ స్పూను నిమ్మరసం, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... వీటన్నింటినీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి రాత్రి నిద్రపోయే ముందు తాగాలి.
* సగం యాపిల్, పది పాలకూర ఆకులు, ఒక టీ స్పూను నిమ్మరసం, ఒక టీ స్పూను పంచదార, చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్ క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... వీటిని మిక్సర్‌లో బ్లెండ్ చేసి సాయంకాలం తాగాలి.



* అర కప్పు పెరుగు, చిన్న అల్లం ముక్క, ఒక టీ స్పూను నిమ్మరసం, చిటికెడు దంచిన పచ్చిమిర్చి, తగినంత ఉప్పు, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీరు... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి, మట్టి గ్లాసులో పోసి మధ్యాహ్నం తాగాలి.
* ఒక గ్లాసు కొబ్బరి బోండాం నీళ్లు, బోండాలో ఉండే కొబ్బరి మీగడ, చిటికెడు పంచదార, చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్‌క్యూబ్స్... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి ఉదయం 11 గంటలకు తాగితే బూస్టర్ డోస్‌లా పనిచేస్తుంది.
* పావు కప్పు క్యారెట్, అర కప్పు ఆరెంజ్ జ్యూస్, పావు కప్పు యాపిల్, పావు కప్పు బీట్‌రూట్, చిటికెడు ఉప్పు, చిటికెడు పంచదార, నాలుగు ఐస్‌క్యూబ్స్, ఒక గ్లాసు చల్లటి నీళ్లు... అన్నీ కలిపి మిక్సర్‌లో బ్లెండ్ చేసి ఉదయం బ్రేక్ ఫాస్ట్‌తో పాటు తీసుకోవాలి. వేసవిలో ప్రతీ రోజూ వీటిని తాగితే ఎండదెబ్బ బారిన పడకుండా, నీరసపడిపోకుండా హాయిగా ఉండొచ్చు.

# మానసిక ఆరోగ్యం కోసం..

టీనేజ్‌లో దృఢమైన స్నేహాలు ఉన్న పిల్లల మానసిక ఆరోగ్యం ఎంతో బాగుంటుందట. వారికి యాంగ్జయిటీ, డిప్రెషన్ వంటి మానసిక జబ్బులు దరిచేరవట. అంతేకాదు సోషల్ యాక్సెప్టెన్సీ, స్వీయ అంగీకారం వంటి సద్గుణాలు కూడా వారిలో బాగా ఉంటాయట. అందుకే పిల్లలు నలుగురితో కలివిడిగా ఉండడం, స్నేహాలు పెంపొందించుకోవడాన్ని తల్లితండ్రులు ప్రోత్సహించాలంటున్నారు అధ్యయనకారులు. యుక్తవయసులో వారు పెంపొందించుకున్న సన్నిహిత స్నేహాలు వారిని మానసికంగా దృఢంగా తయారుచేస్తాయట. పిల్లలకున్న స్నేహితులను బట్టి దీర్ఘకాలంలో వారి మానసిక, శారీరక ఆరో



గ్యాలను సైతం కనిపెట్టవచ్చని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మంచి స్నేహాలున్న హైస్కూలు విద్యార్థులు మానసికపరమైన వివిధ అంశాల్లో ఎంతో మెరుగుదలను ప్రదర్శిస్తారట. కానీ స్కూలు రోజుల్లో తమ ఫ్రెండ్స్ సర్కిల్‌కే పరిమితమైన వారు భవిష్యత్తులో తీవ్రమైన సోషల్ యాంగ్జయిటీకి గురయ్యే అవకాశాలు బాగా ఉన్నాయట.

15 నుంచి 25 సంవత్సరాల వయసులో ఉన్న 169మంది యువతీయువకుల మీద పది సంవత్సరాల పాటు ఈ స్టడీని కొనసాగించారు. ప్రతి సంవత్సరం వీళ్లని పరీక్షించారు. రకరకాలుగా వారి మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేశారు. అలా 25 ఏళ్లల్లో యువతీయువకుల్లో పెరిగిన యాంగ్జయిటీ, సోషల్ యాక్సెప్టెన్సీ, స్వయం అంగీకారం, ఒత్తిడి లక్షణాల తీవ్రతను పరిశీలించారు. యుక్తవయసులో స్నేహాలు లేని వారిలో తక్కువ కాలంలోనే మార్పులు తలెత్తడాన్ని కూడా పరిశోధకులు గమనించారు. తల్లితండ్రులు తమ పిల్లలు మంచి స్నేహాలు చేసేలా ప్రోత్సహించి వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా చూడాలని అధ్యయనకారులు సూచిస్తున్నారు.

# కుంగిపో వద్దమ్మా!

గర్భం దాల్చింది మొదలు, తొమ్మిది నెలలు మోసి, పండంటి బిడ్డను ప్రసవించేవరకూ... ప్రతి క్షణాన్నీ, మాతృత్వపు మధురిమల్నీ మనసారా ఆస్వాదిస్తారు మహిళలు. అయితే అరుదుగా కొందరిలో ఆనందానికి బదులు అంతులేని నిరాశానిస్పృహలు అలుముకుంటాయి. మానసికంగా కుంగిపోతారు. బిడ్డ పోషణ గురించిన ఆసక్తి ఉండదు. అర్థం కాని, అర్థం లేని భయాలు, అనుమానాలు చెలరేగుతాయి. కొన్నిసార్లు ఆత్మహత్యలకూ తెగబడతారు. ఈ స్థితే... 'పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్'!



ఇది కొంత ఆశ్చర్యంగా అనిపించవచ్చు. ఇలా కూడా ఉంటుందా? అని అనిపించవచ్చు. కానీ గర్భిణి లేదా బాలింత డిప్రెషన్‌కు లోనవడం సర్వసాధారణం. ఇందుకు మానసిక కారణాలు ఉండొచ్చు. మానసిక రుగ్మతల పూర్వ చరిత్ర ఉండి ఉండవచ్చు. ప్రసవంతో హార్మోన్ల స్రావాలు హఠాత్తుగా తగ్గడం వల్ల కూడా ఈ పరిస్థితి తలెత్తవచ్చు. విపరీతమైన ఒత్తిడి వల్ల కూడా ఇలా జరగవచ్చు. ఉదాహరణకు.....

అప్పటిదాకా సాధారణ ప్రసవమే జరుగుతుందని అనుకున్నా, ఊహించని కారణాల వల్ల సి సెక్షన్ జరిగినప్పుడు

ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తినప్పుడు

భర్త, కుటుంబీకుల తోడ్పాటు లోపించినప్పుడు

ప్రసవం గురించి విపరీతమైన భయాలు ఉన్నప్పుడు

చెప్పుడు మాటలు విని పెంచుకున్న అపోహల వల్ల

చనుబాలు రాకపోయినా

న్యూక్లియర్ ఫ్యామిలీ (భార్య, భర్త తప్ప ఇతరులు ఎవరూ లేని కుటుంబం)

ఇలా.. కారణం ఏదైనా నిరాశకు లోనవుతున్నట్టు అనిపించినా, ఆ లక్షణాలను కుటుంబసభ్యులు గమనించినా వెంటనే వైద్యులను సంప్రతించాలి. 'అలా అనిపించడం మామూలేలే! మేమంతా పిల్లల్ని కన్నవాళ్లమేగా?' అంటూ తేలికగా తీసిపారేయకుండా వెంటనే అప్రమత్తమవడం మంచిది. డిప్రెషన్ ప్రసవం తర్వాతే కాదు, ముందూ రావచ్చు. ప్రసవమై బిడ్డకు 4 నెలల నుంచి ఏడాది వయసొచ్చేవరకూ కొనసాగవచ్చు. ఇది వ్యక్తికీ వ్యక్తికీ, వేర్వేరుగా ఉంటుంది.

### లక్షణాలు సుస్పష్టం!

అకారణంగా ఏడుపు రావడం, కోపం, చీకాకు, నీరసం

నిద్ర పట్టకపోవడం, బిడ్డకు ఎవరైనా హాని తలపెడతారేమోననే భయం, రాత్రుళ్లు మేలుకుని ఉండడం

తమకు తాము లేదా బిడ్డకు హాని తలపెట్టాలనే ఆలోచనలు కలగడం, బిడ్డ మీద అనిష్టం, బిడ్డకు పాలివ్వకపోవడం

ఆత్మహత్య ఆలోచనలు

### తీవ్రత ఎవరిలో ఎక్కువంటే?

సాధారణ మహిళలతో పోలిస్తే, చిన్నప్పటి నుంచీ డిప్రెషన్‌కు లోనవుతున్నవారు, భర్త ప్రేమను పొందలేనివారు, గతంలో ప్రసవ సమయంలో డిప్రెషన్‌కు లోనయినవాళ్లు తప్పనిసరిగా గర్భం దాల్చిన తొలినాళ్లలోనే డిప్రెషన్ బారిన పడుతూ ఉంటారు. వీరిలో గర్భం దాల్చామనే ఆనందం మచ్చుకైనా కనిపించదు. తీవ్రమైన భావోద్వేగాలను వ్యక్తపరుస్తూ ఉంటారు. కొందరికి ప్రసవం ముందువరకూ లేని డిప్రెషన్ తర్వాతి ఏడు రోజులూ తీవ్రంగా ఉంటుంది. ఆ సమయంలో పిల్లలను దగ్గరకు తీసుకోరు. వాళ్లకు పాలివ్వడానికి ఇష్టపడరు. ఆ ఏడు రోజులూ దాటితే ఈ మహిళలు తిరిగి మామూలుగా మారిపోతారు. ఇంకొందరిలో ప్రసవమైన 4వ నెలలో పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ తీవ్రత పెరుగుతుంది. పిల్లల పెంపకం వారిలో ఒత్తిడిని పెంచుతుంది. ఇలా మొదటిసారి తల్లిగా మారిన మహిళల్లో ఎక్కువ.

### వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి

మహిళలు తమకున్న నిరాశానిస్పృహలను వ్యక్తం చేయడానికి ఇష్టపడరు. కానీ ఇలాంటి భావనలను నిర్లక్ష్యం చేయకూడదు. దానంతట అదే తగ్గిపోతుందిలే! అనే నిర్లక్ష ధోరణీ తగదు. అకారణంగా, ఏమాత్రం మనసు బాధగా అనిపిస్తున్నా, ఊరికే ఏడుపొస్తున్నా, తిండి మీద ఆసక్తి తగ్గినా, నిద్ర పట్టకపోతున్నా వెంటనే గైనకాలజిస్టును కలిసి పరిస్థితి వివరించాలి. ఒకవేళ గతంలో డిప్రెషన్ బారిన పడి ఉంటే ఆ విషయాన్నీ వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి. ఏ మందులు వాడుతున్నదీ చెప్పాలి. ప్రసవం తర్వాత ఏడు రోజుల్లో ఇవే లక్షణాలు మొదటిసారి కనిపించినా అశ్రద్ధ చేయకూడదు. గతంలో ప్రసవానికి ముందుగానీ, తర్వాతగానీ ఈ లక్షణాలు ఎదుర్కొన్న మహిళలు గర్భం దాల్చిన వెంటనే ఈ విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి.



### నిర్లక్ష్యం చేస్తే?

డిప్రెషన్ కొంతమందిలో విపరీతమైన ప్రవర్తనకు దారి తీస్తుంది. తమకు తాము హాని తలపెట్టుకుంటారు, లేదా బిడ్డకు హాని తలపెడతారు. ఇంకొందరు మహిళలు భర్తలనూ వదలరు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలూ వాళ్లను వేధిస్తాయి. తమకున్నది తాత్కాలిక మానసిక అసమతౌల్యం అని గ్రహించలేక, తీవ్రమైన చర్యలకు పాల్పడుతూ ఉంటారు. కుటుంబ సభ్యులకూ అవగాహన లేక వారి ప్రవర్తనను తప్పుబడుతూ ఉంటారే తప్ప ఆరోగ్య సమస్యగా భావించి, వైద్యుల దగ్గరకు తీసుకెళ్లరు. నిజానికి గర్భిణిగా లేదా బాలింతగా ఉన్న సమయంలో నిరాశా నిస్పృహలు తలెత్తడం కొంత సహజమే! దాదాపు 50% మంది మహిళలు ఈ ఇబ్బందిని తప్పక ఎదుర్కొంటూ ఉంటారు. కొందరు దృఢమైన మనస్తత్వం కలిగినవారు మౌనంగా భరించగలుగుతారు. మరికొందరు బలహీనులు దీని బారినపడి ఏకంగా ప్రాణాలు కోల్పోయి కన్న బిడ్డలను అనాథలుగా మిగులుస్తూ ఉంటారు. డిప్రెషన్... ఆ మహిళకే కాకుండా పుట్టిన బిడ్డకూ హానికరమే! ఈ సమస్యను చికిత్సతో నయం చేయకపోతే, వారికి పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక 'అటెన్షన్ డెఫిసిట్ హైపరాక్టివ్ డిజార్డర్'కి గురవుతారు. ఈ పిల్లలు ఎక్కడా నిలకడగా కూర్చోకుండా విపరీతమైన ప్రవర్తన కలిగి ఉంటారు.

### కంగారు పడవద్దు!

మొదటిసారిగా గర్భం దాల్చిన మహిళల మీద చెప్పుడు మాటల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాగే చిన్నప్పటి నుంచీ ఏర్పరుచుకున్న అపోహలు కూడా ఎక్కువ ప్రభావాన్నే చూపిస్తాయి. ప్రసవం గురించి, ఆ సమయంలో కలిగే నొప్పి గురించీ పెద్దలు చెప్పే మాటలు మహిళల్లో తెలియని భయాన్ని నింపుతాయి. దాని వల్ల కూడా గర్భిణుల్లో డిప్రెషన్ తలెత్తవచ్చు. తొలి ప్రసవమైతే, ప్రసవం తర్వాత రెండు మూడు రోజులపాటు తల్లి రొమ్ముల నుంచి నీరు లాంటి ద్రవమే కారుతుందిగానీ, పాలు రావు. ఇది చూసి 'నీకు పాలు రావేమో! ఇక నీ బిడ్డకు పోత పాలే పట్టించాలేమో?' అని ఇరుగుపొరుగూ అంటే అది తప్పు. తొలి ప్రసవం జరిగినప్పుడు ఈ లక్షణాలు సహజం. మూడు రోజుల తర్వాత పాలు తప్పకుండా వస్తాయి. కంగారు పడవలసిన అవసరం లేదు. బిడ్డకు పాలు సరిపోతాయి కూడా! ఒకవేళ నాలుగు నెలల తర్వాత పోతపాలు పట్టించే పరిస్థితి వచ్చినా కంగారు పడకూడదు.

గర్భం, ప్రసవం తాలూకు మధురిమలకు అడ్డుగోడగా నిలిచే డిప్రెషన్‌ను పారదోలడం పూర్తిగా మహిళల చేతుల్లోనే ఉంది. లక్షణాల ఆధారంగా పరిస్థితిని గ్రహించి వైద్యుల దృష్టికి తీసుకెళ్లి సమర్థమైన చికిత్స తీసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా మహిళలతో పాటు వారి కుటుంబసభ్యులు కూడా అవగాహన ఏర్పరుచుకోవాలి.

### బిడ్డ మీద ప్రభావం తక్కువే!

గర్భిణులకు ఇచ్చే మందుల ప్రభావం ఎంతో కొంత గర్భస్థ శిశువుల మీద, పుట్టిన పసికందుల మీద ఉంటుంది. అయితే తల్లి క్షేమం ప్రధానం కాబట్టి మందులు ఇవ్వక తప్పదు. ఇక పాలిచ్చే తల్లుల పాల ద్వారా పసికందులకు అందే మందుల ప్రభావం కంటే చనుబాల ద్వారా అందే పోషకాలు విలువైనవి. కాబట్టి బిడ్డకు పాలు పట్టించడం మానకూడదు. ఇక సైకోటిక్ దశకు చేరుకున్న తల్లులు బిడ్డలకు పాలిచ్చే పరిస్థితిలో కూడా ఉండరు కాబట్టి భయపడవలసిన అవసరం లేదు.

### చికిత్సలున్నాయి!

ప్రసవం ముందైనా, తర్వాతైనా డిప్రెషన్ తాలూకు లక్షణాలు కనిపిస్తే మొదట కౌన్సెలింగ్ ఇవ్వవలసి ఉంటుంది. వారి మెడికల్ హిస్టరీ ఆధారంగా డిప్రెషన్ గురించి లోతైన అవగాహన ఏర్పరుచుకుని, తదనుగుణంగా చికిత్సను సూచిస్తాం! ప్రారంభంలో కౌన్సెలింగ్ ఉంటుంది. దీంతో చాలావరకూ లో ఫీలింగ్, పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్‌లు తగ్గుముఖం పడతాయి. ఒకవేళ అప్పటికీ తగ్గకపోతే యాంటీ డిప్రెసెంట్లు ఇవ్వవలసి ఉంటుంది. వీటితో కూడా అదుపు కాకుండా సైకోటిక్ దశకు చేరుకుంటే ఆ సమస్యకు తగిన చికిత్స ఇవ్వవలసి ఉంటుంది. ఏదేమైనా గర్భిణుల్లో, బాలింతల్లో ఈ భావోద్వేగాలను అలక్ష్యం చేయకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే కుటుంబసభ్యులే చొరవ తీసుకుని వైద్యుల దగ్గరకు తీసుకెళ్లాలి. కొందరికి కొన్ని నెలలపాటు చికిత్స చేస్తే డిప్రెషన్ పూర్తిగా పోతుంది. కొందరికి అరుదుగా జీవితాంతం మందులు వాడవలసి రావొచ్చు.

# స్మార్ట్‌గా.. ఫిట్‌గా!

**శరీరంలో చేరిన అనవసరమైన కొవ్వును కరిగించడానికి ఆండ్రాయిడ్, ఓఎస్ వెర్షన్లలో అందుబాటులో ఉన్న ఫిట్‌నెస్ యాప్స్ విశేషాలివి...**

### సెవెన్ మినిట్ వర్కవుట్

ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం ఎంతో అవసరం. ఈ బిజీ షెడ్యూల్‌లో వ్యాయామానికి ఖాళీ ఎక్కడిది అని ప్రశ్నించే వాళ్లూ ఉంటారు. అలాంటి వాళ్ల కోసమే ఈ యాప్. కనీసం ఉదయం ఏడు నిమిషాలు కేటాయిస్తే చాలు... మిమ్మల్ని ఫిట్ చేయడానికి ఓ యాప్ రెడీగా ఉంది. అదే 'సెవెన్ మినిట్ వర్కవుట్'. ఇందులో వర్కవుట్ ఎలా చేయాలో అన్ని వివరాలతో పాటు డెమో వీడియోలూ ఉంటాయి.



### స్ప్కాట్స్

వ్యాయామం చేస్తున్నారు సరే... ఎలాంటి డైట్ తీసుకోవాలి? డైట్ గురించి తెలియకపోతే కసరత్తులకు ఫలితం ఉండదు. దీనికోసం 'స్ప్కాట్స్' అనే యాప్ ఉంది. ఇందులోకి లాగిన్ అయి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేస్తే దానికి తగ్గ ఫిట్‌నెస్ ప్లాన్‌ను చెబుతుందీ యాప్.

### మై ఫిట్‌నెస్ పాల్

ఎటువంటి ఆహారం తింటే ఎన్ని క్యాలరీలు శరీరంలోకి వెళతాయో, ఏ వ్యాయామం చేస్తే అవి ఖర్చవుతాయో తెలియాలంటే మీ ఫోన్‌లో ఫిట్‌నెస్ పాల్ ఉండాల్సిందే. అంతే కాదు మీరు కొన్న ఆహారం ప్యాకెట్ మీద ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు...కార్బొహైడ్రేట్స్, ప్రొటీన్లు, కొవ్వు శాతాలు ఆ ఆహారంలో ఎంత ఉన్నాయో చెబుతుంది.

### ట్రైఫెక్టా

క్రాస్‌ఫిట్ ట్రైనింగ్ తీసుకునేవారికి ఈ యాప్ బెస్ట్ ఆప్షన్. క్రాస్‌ఫిట్ ట్రైనింగ్‌కీ, సాధారణ వ్యాయామానికి చాలా తేడా ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఈ తరహా శిక్షణకు ఎంతో డిమాండ్ పెరుగుతోంది.

# వారానికోరోజు మజ్జిగ చాలు

ఇంట్లో పేరుకొనే చెత్తను ఎప్పటికప్పుడు తీసేస్తాం. మరి మన శరీరంలో పేరుకొనే మలినాలు. వాటినీ తొలగించాలి లేదంటే అనారోగ్యాలు దాడిచేస్తాయి. వాటిని ఎప్పటికప్పుడు తొలగించడమే కాదు... అవి పేరుకోకుండా కూడా జాగ్రత్తపడాలి. అందుకు ఆయుర్వేద పరంగా ఏం చేయాలో చూద్దామా...

శరీరంలో అనేక రసాయన చర్యలు జరుగుతాయి. వాటిలో భాగంగానే కొన్ని మలినాలు శరీరం నుంచి విడుదలవుతూ ఉంటాయి. ఆహారం జీర్ణమయ్యాక, శ్వాస తీసుకునేటప్పుడు, కండరాల కదలిక... ఇలా ప్రతీ చర్యలోనూ మలినాలు విడుదలవుతూనే ఉంటాయి. ఇవి మలం, మూత్రం, నిశ్వాస, చెమట రూపంలో బయటికి వెళ్లిపోయేలా మన శరీరంలో ఏర్పాట్లున్నాయి. ఇవన్నీ సక్రమంగా జరిగి, శరీరంలో మలినాలు పేరుకోకుండా ఉంటేనే అనారోగ్యాలు దరిచేరవు.

శరీరంలో పేరుకునే రోగకారకాలను టాక్సిన్లు (ఆమం) అంటారు. ఇవి శరీరంలో పేరు కోకుండా ఉండటానికి, అలాగే పేరుకున్న వాటిని బయటికి పంపడానికి పలు పద్ధతులను ఉపయోగించవచ్చు. వాటినే 'లంఘన చికిత్సలు' అంటారు. వీటిలో కొన్నింటిని వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి. అలాగే మరికొన్ని తేలిక పద్ధతులను మనమే సొంతంగా చేసుకోవచ్చు. 'ఉపవాసం', 'పాచనం' అనే రెండు పద్ధతుల ద్వారా శరీరంలోని మలినాలను బయటికి పంపించొచ్చు. ఈ పద్ధతుల్లో భాగంగా మనం తీసుకునే ఆహారాన్నే 'డిటాక్స్ డైట్స్' అంటారు.

నిమ్మరసం, మజ్జిగ: వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థాలను మానేసి, కేవలం ద్రవపదార్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి.

*ఉపవాసం చేయలేని వారు వారానికి ఒక రోజు కేవలం జావ తీసుకున్నా కూడా శరీరంలో పేరుకున్న వ్యాధి కారకాలను తగ్గించు



కోవచ్చు. ఇందుకోసం అర కప్పు బియ్యం, కప్పు పెసరపప్పును విడివిడిగా వేయించి, రెండింటినీ కలిపి కొంచెం బరకగా రవ్వలా మిక్సీ పట్టి భద్రపరుచుకోవాలి. కప్పు రవ్వకి నాలుగు కప్పుల నీరు తీసుకోవాలి. ముందుగా నీళ్లను పొయ్యిమీద పెట్టాలి. అవి మరుగుతున్నప్పుడు రవ్వ వేయాలి. అది ఉడికి, జావలా తయారయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసిన తాలింపు, చెంచా నెయ్యి వేసుకుని వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలి. ఇలా రోజులో రెండు లేదా మూడు సార్లు ఈ జావని తీసుకుంటే చాలు. ఇలా వారానికి ఒకసారైనా ఘనపదార్థాలు తగ్గించడం మంచిది.

జీర్ణశక్తిని పెంచుకుంటే...ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియనే 'పాచనం' అంటారు. మనం తీసుకునే ఆహారం సంపూర్ణంగా జీర్ణమైతే శరీరంలో వ్యాధికారకాలు పేరుకోవు. అందుకే తేలికగా జీర్ణమయ్యే పదార్థాలనే ఎంచుకోవాలి. అలాగే పొట్ట నిండేవరకు తినకూడదు. ఒకసారి తీసుకున్న ఆహారం పూర్తిగా జీర్ణమయ్యేవరకు మళ్లీ ఏదీ తినకూడదు. రాత్రిపూట ఎనిమిది గంటల్లోపే ఆహారాన్ని తీసుకోవాలి. ఈ నియమాలను పాటిస్తే మలినాలు పేరుకొనే సమస్య ఉండదు.కొన్ని పదార్థాలు జీర్ణశక్తిని పెంచుతూనే, మలినాలను కూడా తగ్గిస్తాయి. అదెలాగంటే...

* ఆహారం తినే ముందు అరచెంచా అల్లం ముక్కలు, చిటికెడు సైంధవ లవణం కలిపి తినాలి. తేలిగ్గా జీర్ణమవుతుంది.
* శొంఠిని నేతిలో వేయించి పొడి చేసి భద్రపరుచుకోవాలి. అన్నంలో మొదటి ముద్దను శొంఠి, నెయ్యి కలిపి తీసుకోవాలి.
* లీటరు నీళ్లను కాచి, వేడిగా ఉన్నప్పుడే ఫ్లాస్కులో పోయాలి. అందులో కొద్దిగా అల్లం ముక్కలు, పావు చెంచా చొప్పున జీలకర్ర, సోంపు, కొద్దిగా మిరియాల పొడి, ఎనిమిది పుదీనా ఆకులు వేసి మూత పెట్టేయాలి. రోజు మొత్తంలో ఈ నీటిని కొద్దికొద్దిగా తాగుతుంటే మలినాలు తొలగిపోతాయి. ఇటువంటి తేలికపాటి చిట్కాలు పాటిస్తే, వ్యాధులబారిన పడకుండా ఉండొచ్చు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు.

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి.

దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బ్జడెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.

# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు.

ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.

## కథ పాతదే అయినా..జాతర కొత్తది



ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు.

లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.

కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది.

## ఆదిసాయి కుమార్ శంబాల ట్రైలర్ విడుదల



ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.

# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.




## రోషన్ ఛాంపియన్ టీజర్ విడుదల

నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**